క్లుప్తంగా

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

• రూ. 3 లక్షల ఆస్తి నష్టం



తనకల్లు: మండల పరిధిలోని గందోడివారి పల్లిలో తవళం తిరుపతయ్యకు చెందిన ఇల్లు శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతయ్య తన ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకునేందుకు ఇంటికి తాళం వేసి గ్రామ సచివాలయానికి వెళ్లాడు. అయితే కొద్ది సేపటికే ఇంట్లో నుంచి మంటలు వచ్చాయి. గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే తిరుపతయ్యకు సమాచారం ఇచ్చారు. దీంతో తిరుపతయ్య పరుగున ఇంటి వద్దకు చేరుకున్నాడు. ఇంట్లో ఉన్న ఫ్రిజ్ నుంచి షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు గుర్తించారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. అప్పటికే ఇంట్లోని బీరువా, మంచాలు, ఇతర ఫర్నిచర్, టీవీ, సరుకులు, బట్టలు కాలి బూడిదయ్యాయి. ఇల్లు పూర్తిగా దెబ్బతింది. దాదాపు రూ.3 లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. కట్టుబట్టలే మిగిలాయని, ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కన్నీటి పర్యంతమయ్యాడు.

ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా మదన్



కదిరి: ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా కదిరి పట్టణానికి చెందిన చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ మదన్‌కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అవకాశం కల్పించింది. ఈ మేరకు ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా.సాంబశివారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా సమయంలో ఈయన రోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉచిత వైద్య సేవలందించారు. అలాగే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన నియామకంపై ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ సాంబశివారెడ్డి, సీఎం స్పెషల్ సెక్రెటరీ డా.హరికృష్ణకు మదన్ కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు పాసు ఖర్చు వితరణ

కదిరి అర్బన్: నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థుల ఉచిత, రాయితీ బస్సు పాసులకు అయ్యే ఖర్చును (3 నెలలకు) రియల్టర్ పాలెం సుధాకర్ వితరణ చేస్తున్నారు. విద్యార్థి తన స్కూల్ వివరాలను ఏపీ ఎస్ ఆర్టీసీ వెబ్‌పోర్టల్‌లో లేదా దరఖాస్తును పూరించి ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపాల్‌తో సంతకం చేయించి ఆధార్, ఫొటోలతో బస్టాండ్‌లోని బస్సు కౌంటర్‌లో ఇచ్చి ఉచిత, రాయితీ బస్సు పాసు పొందవచ్చని పేర్కొన్నారు. 1వ తరగతి నుంచి డిగ్రీ వరకూ చదివే విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. విద్యార్థుల బస్సు పాసు ఖర్చును చెల్లిస్తున్న పాలెం సుధాకర్‌ను డిపో అధికారులు అభినందించారు.

వైద్యులు దేవుళ్లతో సమానం



ధర్మవరం అర్బన్: వైద్యులను సన్మానిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని రోటరీక్లబ్‌లో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యులు నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నజీర్, వెంకటేశులు, దామోదర్, రాజేశ్వరిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు జయసింహకార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్‌గుప్తా, సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్ బాబు, బీవీ చలం పాల్గొన్నారు.

కదిరి టౌన్: అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని కదిరి డీఎస్పీ శ్రీలత పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా రక్తదాతలతో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీఎస్పీ శ్రీలత, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఐనుద్దీన్ హాజరయ్యారు. కొన్ని రోజులుగా కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసిన 25 మందిని సన్మానించారు.

అర్హులకు పథకాలు అందించడమే లక్ష్యం



ఎన్‌పీకుంట: మరికొమ్మదిన్నెలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



ఓడీ చెరువు: జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



చెన్నేకొత్తపల్లి: లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

• 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పీవీ సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

ఎన్‌పీకుంట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మరికొమ్మదిన్నెలో శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం జరిగింది. 11 రకాల సేవలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఉచితంగా అందించారు. మరికొమ్మదిన్నె పంచాయతీలో వివిధ సమస్యలపై 607 టోకెన్లను జనరేట్ చేయగా 557 సమస్యలను సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పరిష్కరించారన్నారు. ఈనెల 30 వరకూ సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు మంజూరు చేసి, సమస్యలను పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాము, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, కొత్త రంగారెడ్డి, మైనర్ ఇరిగేషన్ డీఈ గంగాద్రి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, డీటీ రవి నాయక్, ఈఓఆర్డీ మనోహర్, వాటర్‌షెడ్ చైర్మెన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, రంగారెడ్డి పాల్గొన్నారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్లలో 1, 2, 3 వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలో వలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ సర్వే చేస్తారన్నారు. సమస్యలపై వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్ బాషా, ప్రణీత్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

గాండ్లపెంట: ప్రభుత్వ సేవలు అవసరమైన వారికి ఇంటి వద్దనే అందించాలన్నదే 'జగనన్న సురక్ష' కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గొడ్డువెలగల సచివాలయంలో శనివారం సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. గొడ్డువెలగల సచివాలయ పరిధిలోని 796 గృహాలను వలంటీర్లు, అధికారులు సందర్శించారన్నారు. 779 మంది ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్, ఎంపీడీఓ యాదవేంద్ర, డిపూటీ తహసీల్దార్ రవి, ఈఓఆర్డీ సునిత, కార్యదర్శి సయ్యద్ బాషా, తుమ్మలబైలు సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీపీ జగన్మోహన్, మండల జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసులు,ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేదవారికి రక్షగా నిలుస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కనుముక్కలలో ఆయన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని నెలరోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కనుముక్కల సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం కనుముక్కలలోని 250 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌సానే రమాదేవి, తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, వైస్ ఎంపీపీ పవన్ కుమార్ రెడ్డి, వెల్దుర్తి, బసంపల్లి సర్పంచ్‌లు జీవిత, నారాయణ స్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి, సానే రాజారెడ్డి, డీటీ అనురాధ, నాయకులు నరసింహారెడ్డి, ఎస్‌టీడీ శీన, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: అల్లుగుండు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదదీ వరకూ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్,ఆర్‌ఐ అశోక చక్రవర్తి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు సమీవుల్లా, జిలాన్, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

ఓడీ చెరువు: 'జగనన్న సురక్ష' పేదలకు రక్ష అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఓడీ చెరువు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయాల ద్వారా గుర్తించిన సమస్యలతో పాటు జగనన్న సురక్ష కార్యక్రమంలో జూలై 31 వరకూ సర్వే చేపట్టాలన్నారు. సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. అర్హులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో గృహ నిర్మాణ పనులపై సమావేశం నిర్వహించారు. అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈ షామీర్‌బాషా, ఏఈ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రామనాథరెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి, మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్లకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఆనందరెడ్డి, సర్పంచు గోవిందు, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా పాల్గొన్నారు.

కదిరి అర్బన్/పుట్టపర్తి/తనకల్లు/బత్తలపల్లి/అమడగూరు/ముదిగుబ్బ/ధర్మవరం రూరల్/పుట్టపర్తి టౌన్/తాడిమర్రి/కనగానపల్లి/రామగిరి: కదిరి పట్నం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమైంది. 460 ధ్రువపత్రాలు ప్రజలకు అందజేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి, మండల స్పెషలాఫీసర్ సుబ్బారావు, ఎంపీడీఓ అంజనప్ప తెలిపారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్ పాల్గొన్నారు. బత్తలపల్లి-1 సచివాలయంలో జగనన్న సురక్ష ప్రారంభమైంది. ప్రజలు సమస్యలపై వినతిపత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌ఓ వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం ఆర్డీఓ తిప్పేనాయక్, తహసీల్దార్ యుగేశ్వరిదేవి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నల్లమాడ మండలంలోని చారుపల్లి సచివాలయం పరిధిలో శనివారం 296 మందికి కుల, నివాస, ఆదాయ తదితర 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి ఎం.రంగస్వామి, ఎంపీడీఓ కొండన్న పాల్గొన్నారు. బుక్కపట్నం మండలంలోని గోకవారిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అమడగూరు మండలం పూలకుంటపల్లిలో సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. తాడిమర్రిలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, కనగాపల్లిలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి తదితరులు సర్టిఫికెట్లు అందజేశారు. ముదిగుబ్బ మండల పరిధిలోని ఉప్పలపాడు, దొరిగిల్లు గ్రామాల్లో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఇందుకూరి నారాయణరెడ్డి పాల్గొన్నారు. తనకల్లు, కొత్తచెరువులో అధికారులు, ప్రజాప్రతినిధులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రామగిరిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు. ధర్మవరం మండల పరిధిలోని కుణుతూరులో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నక్రిష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి పాటిల్ శ్రీకాంత్‌రెడ్డి సర్పంచ్ సత్యమయ్య పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఓడీ చెరువు: మండలంలోని కొండకమర్ల సచివాలయం-2 పరిధిలోని నాయనాకోట, వీరప్పగారిపల్లి, నాయనాకోట తండా, ఎద్దులవాండ్లపల్లి, మారుతీతండా, చెరువువాండ్ల పల్లి గ్రామాల్లో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరవుతారని మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్లకృష్ణారెడ్డి శనివారం తెలిపారు.

22న ప్రత్యేక లోక్ అదాలత్

కదిరి టౌన్: ఈనెల 22వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

తలుపుల: గొల్లపల్లి తండాలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటలను కేరళ లకోన్ సంస్థ ప్రతినిధి ఎం.విష్ణు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శంకరనాయక్ సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. రైతు డైరీ, సీజనల్ పార్మ్స్, మార్కెటింగ్, సేంద్రియ సాగు పద్ధతులు, విత్తనం తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే సోమాలవాండ్లపల్లి, ఓడులపల్లి గ్రామాల్లో పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఎస్‌ఏ సంస్థ కో-ఆర్డినేటర్ ఆదినారాయణ, విత్తన అధికారి జనార్దన్, పీజీఎస్ కో-ఆర్డినేటర్ అశోక్ కుమార్, శ్యామల, గంగులప్ప, రమణ పాల్గొన్నారు.

పరామర్శ

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని జౌకల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మధుసూదన్‌రెడ్డి (25) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శనివారం జౌకల గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులతో కలిసి మధుసూదన్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఎంపీపీ ఈటె రాము, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, తిరుమల నాయుడు, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటాం

కనగానపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు వలంటీర్ సరోజమ్మ, ఓబుళపతి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మామిళ్లపల్లి గ్రామానికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ వలంటీర్‌గా సరోజమ్మ చేసిన సేవలతో పాటు ఆమె భర్త ఓబుళపతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా చురుగ్గా పనిచేశారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసే వారికి గుర్తింపు



వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసే వారికి వైఎస్సార్‌సీపీలో తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ యూత్ విభాగం అధ్యక్షుడిగా ఇటీవల నియమించబడిన కోనపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ కూడలిలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ అనుబంధ సంఘాలు పని చేయాలని సూచించారు. టీడీపీ బూటకపు మేనిఫెస్టోను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. అపద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, యూత్, రైతు విభాగాల అధ్యక్షులు చిన్న నాగప్ప, దేవళానాయక్, రవిప్రకాష్, షంషీర్, చిన్నాదేవి, జయమ్మ, నరసింహారెడ్డి, సూర్యనారాయణను ఎమ్మెల్యే పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, ఓడీసీ మండల పరిశీలకులు పీవీ భాస్కర్‌రెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, మాజీ ఎంపీపీ అగిశం ప్రతాప్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గంగిశెట్టి, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రసూల్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లోచర్ల పెద్దారెడ్డికి నివాళి..

ప్రశాంతి నిలయం: ప్రశాంతి గ్రాం సమీపంలోని లోచర్ల పెద్దారెడ్డి కాలనీలో శనివారం లోచర్ల పెద్దారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా లోచర్ల పెద్దారెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లోచర్ల పెద్దారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, జిలా అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి, కౌన్సిలర్ సాయిగీత, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు గంగాద్రి, రెడ్డెప్పరెడ్డి, నాగిరెడ్డి, కవిత, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు ఆర్థికంగా ఎదగాలి



పోరెడ్డివారిపల్లిలో 'జగనన్న పాల వెల్లువ' కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గాండ్లపెంట: పాడి రైతులు నష్టపోకుండా ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోరెడ్డివారిపల్లి, తూపల్లి గ్రామాల్లో శనివారం 'జగనన్న పాలవెల్లువ కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు డెయిరీల కంటే అమూల్ డెయిరీలో పాలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. గతంలో ప్రైవేటు డైరీల వల్ల పాడి రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం 'జగనన్న పాల వెల్లువ' కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని మహిళలే నిర్వహించేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పశు వైద్యాధికారి కేశవనాయక్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్ అలీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దారెడ్డి, హుస్సేన్ పీరా, అచ్యుతరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ఎగువపల్లి, వెలిచలమల, గొకనపల్లి, వెస్టనడిమిపల్లి, టీఎస్‌పల్లి గ్రామాల్లో జగనన్న పాల వెల్లువ సెంటర్లను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులకు మేలు చేకూర్చేందుకు జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, స్థానిక నాయకులు ఈశ్వర్ నాయక్, అంజి, రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోవిందునాయక్, వెంకటరామిరెడ్డి, మాధవరెడ్డి, ఏపీఎం రమణప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డిని విమర్శిస్తే ఊరుకోం



జనసేన పీఏసీ సభ్యుడు చిలకం మధుసూదన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగ్ నాయకులు

ధర్మవరం: పబ్లిసిటీ స్టంట్ కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డిపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని వైఎస్సార్ విద్యార్థి విభాగ్ రాష్ట్ర కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే కేతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిలకం మధుసూధన్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం స్థానిక కాలేజ్ సర్కిల్ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జనసేన పార్టీ టీడీపీకి కొమ్ము కాస్తుంటే ధర్మవరం నియోజకవర్గంలో చిలకం మధు మాత్రం అటు టీడీపీకి ఇటు బీజేపీకి తొత్తుగా పని చేస్తున్నారన్నారు.

గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి బాల కార్మికులను పాఠశాలల్లోకి చేర్చి నిర్బంధ విద్యను అమలు చేస్తున్నారన్నారు. ఇంది సహించ లేక పిల్లల్ని ర్యాగింగ్ చేస్తారంటూ కారు కూతలు కూస్తారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ధర్మవరంలో మధు చేసిన అరాచకాలు, భూ కబ్జాలను ఆధారాలతో సహా బయటపెట్టి ప్రజలకు తెలియజేస్తామన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన మీకు కేతిరెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. ఇప్పటికైనా జనసేన నాయకులు ప్రజల సమస్యలపై మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వినయ్‌తేజ్‌గౌడ్, విష్ణు, విజయ్, దుర్గాప్రసాద్, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రామగిరి: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు శనివారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రం తిరుమణి నుంచి కుంటిమద్దికి చెందిన ఎరుకుల రాజశేఖర్ ద్విచక్ర వాహనంపై 144 మద్యం బాటిళ్లను తీసుకెళ్తుంగా, పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

బత్తలపల్లి: మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన మహిళ అంకాలమ్మ మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ టీవీ శ్రీహర్ష శనివారం తెలిపారు. ఆమె నుంచి 18 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, ధర్మవరం కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు.

డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రశాంతి నిలయం: బీడుపల్లి వద్ద ఉన్న సంస్కృతీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డిజిటల్ విద్యపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ డీఈఓ రంగస్వామి మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుంచి 15 వరకూ మండలాలు, పాఠశాలల వారీగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా స్మార్ట్ టీవీలు, బైజూస్ కంటెంట్, ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.